నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | జూన్ 07, 2024 | www.navatelangana.com

ముమ్మరంగా ఎరువుల దుకాణాల తనిఖీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎరువుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకొని పీడీయాక్ట్ నమోదు చేస్తామని గద్వాల మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్ హెచ్చరించారు. గురువారం గద్వాల మండలంలోని వివిధ రకాల విత్తన దుకాణాలను, రవాణ ఏజెన్సీలను, ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారులతోపాటు టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా షాపుల్లో విత్తనాలు, పురుగు మందులను పరిశీలించారు. రైతులకు ఇచ్చే బిల్లులను, స్టాక్ బోర్డులను, స్టాక్ రిజిష్టర్ లను తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని ఎంఏట ప్రతాప్ కుమార్ పేర్కొన్నారు. విత్తనాలు, మందులు కొనుగోలు చేసిన రైతుకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని, బోర్డుపై ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ జనార్దన్, ఎఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

12న బుధవారం జిల్లా ఆస్పత్రిలో ..
కంటి చికిత్స (ఆపరేషన్) శిబిరం

నవ తెలంగాణ - కంద నూలు

జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మే నెల 12-06-2024 బుధవారం ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,ఎనుగొండ, మహబూబ్ నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు జిల్లా ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు,సాధారణ పరీక్షలు,కరోణ పరీక్షలు ప్రతి రోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.రోగులకు పై పరీక్షలు అన్ని కూడా ఒకరోజు ముందే చేయించుకుని,కంటి ఆపరేషన్ కు అర్హులై ఉంటేనే పంపబడును. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

బ్యాడ్మింటన్ టోర్నీని..
విజయవంతంగా నిర్వహిస్తాం

- వచ్చేనెల 3 నుంచి 6 వరకు ఇండోర్ స్టేడియంలో
- ఎండీబీఏ అధ్యక్షులు ఎస్. శ్యాంసుందర్ గౌడ్



నవతెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని అండోర్ స్టేడియంలో వచ్చేనెల 3 నుంచి 6వ తేదీ వరకు అండర్-19 బాల, బాలికల రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీని విజయవంతంగా నిర్వహిస్తామని మహబూబ్‌నగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎండీబీఏ) అధ్యక్షుడు ఎస్.శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హల్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా జిల్లాలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రంలో ఇండర్ స్టేడియం లేకపోవడం వల్ల రాష్ట్రస్థాయి టోర్నీ నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. మాజీ క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హయాంలో జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటైందని, దీంతో ఇక్కడ టోర్నీ నిర్వహించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలోని ఆరు కోర్టుల్లో సింథటిక్ మ్యాట్ లపై టోర్నీ జరుగుతుందన్నారు. 3వ తేదీన క్వాలిఫైయింగ్ రౌండ్, 4 నుంచి 6 వరకు డబుల్స్, సింగిల్స్, మిక్స్ డ్ విభాగాల్లో మెయిన్ డ్రా పోటీలు జరుగు తాయని తెలిపారు. ఈ టోర్నీలో తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల నుంచి 120 నుంచి 150 మంది క్రీడాకారులు, 12 నుంచి 15 మంది అఫీషియల్స్ పాల్గొంటారని తెలిపారు వారికి వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు రాష్ట్రస్థాయి టోర్నీ కేటాయించినందుకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాలశాఖ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపిచంద్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ, ఎండీబీఏ ప్రధాన కార్యదర్శి ఎల్. రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి సాదత్ ఖాన్, ఉపాధ్యక్షులు హామెద్ అలీ, శివప్రసాద్, ఎంపీ.ప్రవీణ్ కుమార్, ఈసీ మెంబర్లు సతీష్ జోసెఫ్, భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకనంలో
దోషాలను నియంత్రించాలి

- క్యాంపు అధికారి డా.శ్రీధర్ సుమన్
- స్క్రూటీనైజర్లకు ప్రత్యేక సూచనలు



నవతెలంగాణ - మహబూబ్ నగర్

ఇంటర్మీడియేట్ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో సబ్జెక్టుల వారీగా స్క్రూటినైజర్లు మూల్యాంకనంలో దోషాలను నియంత్రించాలని క్యాంప్ అధికారి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం తెలుగు, ఇంగ్లీష్, సంస్కృతం, సివిక్స్, గణితం, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల స్క్రూటినైజర్లకు తగు సూచనలిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు.. అతి జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని అన్నారు. బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో కీలక విధులు నిర్వర్తిస్తున్న వ్యాల్యువేషన్ అధికారుల వివిధ రిజిస్టర్లను, వసతులను, పని తీరును పరిశీలించి ఎగ్జామినర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మొదటి స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకం తో పాటు మూల్యాంకనంలో తరచుగా ఏర్పడుతున్న దోషాలను నివారించాలని బోర్డు సూచనల మేరకు స్క్రూటినైజర్లు బబ్లింగ్ దోషాలు, పోస్టింగ్, టోటలింగ్ లోపాలు తదితర అంశాల పట్ల అతి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఎక్కడైనా సందేహం వస్తే ఛీఫ్ ఎగ్జామినర్లను సంప్ర దించాలని తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను ఛీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని,మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కాళాశాలలకు నోటీస్‌లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్ల అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో ఛీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ప్రిన్సిపాళ్ల భగవంతచారి,ఉమా మహేశ్వర్, అధ్యాపకులు రవీందర్, ఏసీఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు టు పాలమూరు ..
నకిలీ విత్తనాల సరఫరా

- వ్యాపారులే నేరుగా రైతుల నుంచి కొనుగోళ్లు
- చక్రం తిప్పుతున్న నకిలీ మాఫియా
- బస్సులు, కార్లు, రైళ్ల నుంచి రవాణా
- తక్కువ ధర పేరుతో రైతుల లూటీ
- ఆందోళనలో అన్నదాతలు
- నకిలీ మాఫియా నుంచి కాపాడాలని వేడుకోలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లాలో కొందరు వ్యాపారులు కర్నాటక, గుంటూరు, గుజరాత్‌ల నుంచి రైతుల ద్వారానే తెప్పించుకుంటున్నారు. ప్రభుత్వ అధికారుల కన్ను గప్పేలా రైళ్లు, ఆర్టీసీ బస్సులు, కార్లలో రవాణా చేయిం చుకుంటున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా చిన్న బ్యాగుల్లో బట్టలో తీసుకొస్తున్నారు. అక్కడి నుంచి తెచ్చిన విత్తనాలను ఇక్కడి బ్రాండ్ విత్తనాల కంటే తకువ ధరలకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు. నకిలీ విత్తనాలను సాగు చేసిన రైతులు నిలువునా నష్టపోతున్న పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు విస్తృతంగా నిఘా బృందాలను పంపీ నకిలీ విత్తనాలను అరికట్టాలని పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధికంగా సాగు చేసే పంటల్లో పత్తి ఒకటి. ఈ పంట వర్షాదారంగా సాగునీటి ద్వారా పండించే ఏకైక పంటగా జిల్లాలో సాగు చేస్తారు. వాణిజ్య పంటల్లో ఒకటైన పత్తి పంట మం చిగా దిగుబడి వస్తే.. ఆశించిన స్థాయిలో ధరలు ఉంటాయని రైతులు అధిక శాతం పత్తిపైనే దృష్టి సారిస్తారు. అయితే పత్తి విత్తనాలకు సబ్సిడీ లేకపోవడంతో నకిలీ విత్తనాలు 100 శాతం ప్రైవేటు దుఖానాల్లోనే అమ్ముతారు. ఇదే అదునుగా బావించిన కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలను అమ్మి సొమ్ము చేసుకుం టున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వరి, పత్తి పంటలను



సమాన స్థాయిలో సాగు చేస్తారు. కావేరీ 144, కావేరీ 36, వేదసీడ్స్ , చంద్రగోల్డ్, జీఎంసీడ్స్, బవ్య ష్యూ టర్ తధితర విత్తనాలను అధికంగా సాగు చేస్తారు. ఈ విత్త నాల ఖాళీ సంచుల్లో నకిలీ విత్తనాలు సైతం ‹ంపి అమ్ము తున్నారు. ప్రతి ఏటా ఉమ్మడి జిల్లాలో 8.50 లక్షల ఎకరా లలో పత్తి పంటను సాగు చేస్తారు. ఎకరాకు కేజీన్నర పత్తి విత్తనాలు అవసరం ఉంటుంది. 750 గ్రాముల విత్తనాలు అవసరం ఉంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షా 80 వేలు, నాగర్ కర్నూల్‌లో మూడు లక్షల 25 వేలు, వన పర్తిలో 75 వేలు, నారాయణపేటలో లక్షా 80 వేలు, గద్వా లలో రెండు లక్షల ప్యాకేట్లు అవసరం ఉంటుంది. మార్కె ట్‌లో 70 శాతం మా త్రమే విత్తనాలు అందుబాటులో ఉన్నా యి. ఖరీఫ్ పనులు సాగడం లేదు. అందుకే విత్తనాల కోసం



రైతులు ఆసక్తి చూపడం లేదు. జల్లా వ్యాప్తంగా ప్రతి రోజు వెయ్యి ప్యాకెట్లకు‹ మించి అమ్మకం జరగడం లేదు. ఒకేసారి అదును అయితే నకిలీ మూఠా క‹రులు విప్పే అవకాశాలు ఉన్నాయి. విత్తనాలు గుంటూరు, కర్నాకట, గుజరాత్‌ల నుం చి పాలమూరుకు అధికారుల కండ్లు కప్పీ వస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లో ఇప్పటికే రెండు నకిలీ విత్తనాల మూఠాను అరెస్టు చేసి రెండున్నర క్వింటాళ్ల విత్తనాలు స్వాదీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 10 కేసులకు పైగా నమోద య్యాయి. గద్వాల, బూతుప్పూర్, జడ్చర్ల, నాగర్‌కర్నూల్ కేంద్ర ంగా నకిలీ దందా నడుస్తోందని తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు నకిలీ విత్తనాలపై ఓ కన్నేసీ నిందితులను అరెస్టు చేయాలని పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

నకిలీ విత్తనాల సరఫరా చేసే వారిని శిక్షించాలి..

నాగర్‌కర్నూల్ జిల్లాలో పత్తి పంటను అధికంగా సాగు చేస్తారు. చౌకగా ఉన్నాయని నకిలీ పత్తి విత్తనాలను అమ్ము తున్నారు. రాష్ట్ర సరిహద్దుల దగ్గర నిఘా పెంచి నకిలీ ముఠాలను అరెస్టు చేసి శిక్షించాలి. నకిలీ వ్యాపార స్తులు రైతులనే పక్క రాష్ట్రాలకు పంపి కొనుగోలు చేయి స్తున్నట్లు తెలు స్తోంది. టోల్‌గేట్‌ల దగ్గర నిఘా పెంచి నకిలీ విత్తనాల రవాణాను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్.

రైతులను చైతన్యం చేస్తున్నాం..



నకిలీ విత్తనాల కట్టడికి రైతులను చైతన్యం చేస్తున్నాం. ఇప్పటికే పంచాయితీలలో 350 సదస్సులను ఏర్పాటు చేసి నకిలీపై దృష్టి పెట్టాలని చెప్పాం. రైతులు ఎవరూ...పక్క రాష్ట్రంకు వెళ్లి విత్తనాలు కొనుగోలు చేయ రాదు. కొనుగోలు చేసిన విత్తినాలకు బిల్లులు తీసు కోవాలి. ఎక్కడైనా లూజు విత్తనాలు అమ్ముతున్నట్లు మీ దృష్టికి వస్తే... వెంటనే తెలియజేయాలి.

- వెంకటేశ్వర్లు, జేడీఏ, మహబూబ్‌నగర్ జిల్లా .





గ్రూప్ -1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ - వీసీలో సీఎస్‌కు వివరించిన కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసినట్లు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ, వానా కాలం పంట సాగు పై గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించడం జరుగుతుంది. ఉదయం 9.30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు, అభ్యర్థులను ఫ్రిస్కింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలో తీసుకురావడానికి అనుమతి లేదని, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకో వడం జరిగిందని తెలియజేశారు. పరీక్షల ప్రధాన పరిశీలకునికి తప్ప ఏ ఒక్కరూ పరీక్ష కేంద్ర ంలో సెల్ ఫోన్ తో వెళ్ళడానికి వీలు లేదని తెలి పారు. వనపర్తి జిల్లాలో అవసరమైన మేరకు విత్త నాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలి పారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ఇప్పటికే టాస్కోఫర్స్ బృందం ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు నకిలీ విత్తనాల పై అప్రమత్తత, వ్యవసాయ మెలుకువలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం పంటల పై వివరిస్తూ సకాలంలో మంచి వర్షాలు కురవడానే కాకుండా నాణ్యమైన విత్తనాలు, సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నందున రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. లేబుల్ లేని, ప్యాకింగ్ లేని పత్తి విత్తనాలు కొనకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అందుకు అవసరమైన పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనసభ కరపత్రాల విడుదల



నవతెలంగాణ - మహబూబ్ నగర్

మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు యదన్న చేతుల మీదుగా గురువారం జనసభ కరపత్రాను విడుదల చేశారు. గురువారం మహబూబ్‌నగర్ పట్టణం రైల్వే స్టేషన్ ఏరియా కమిటీ హల్ లో మాదిగ అధ్యక్షులు బొర్రా సురేష్ అధ్యక్షతన మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు యదన్న మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమిది గోపా లకృష్ణ చేతుల మీదిగా మాదిగల జనసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యదన్న మాట్లాడుతూ మాదిగలకు 12శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జూన్ 7 నుంచి జరుగుతున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని, అదేవిదంగా ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్రసాధన లో కీలక పాత్ర వహించిన మాదిగల ముద్దుబిడ్డ డాక్టర్ పిడమర్తి రవి ,తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ కావాలని మాదిగలకు జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జన సభ యాత్ర ఈ నెల తేది 9న మహబూబ్‌నగర్ జిల్లా లోని జడ్చర్ల పట్టణంలో సా,4:గంటలకు జరిగే జనసభకు పిడమర్తి రవి వస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా లో మాదిగ యువకులు , మహిళలు మాదిగ మేధావులు మాదిగ జే.ఎ.సీ. అనుబంధ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఎ.సీ. రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీద గోపాలకృష్ణ మాదిగ జే.ఎ.సీ.జిల్లా కార్యదర్శి సీనియర్ జర్నలిస్టు దిలీప్ కుమార్ అరుణ్ కుమార్ మాదిగ జే.ఎ.సీ. జిల్లా నాయకులు సుమన్ , పులిజాల విజయకుమార్ , విద్యాసాగర్ , దేవరకొండ గోపాల్, చంద్రశేఖర్ , అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ - కందనూలు

జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ , రీజినల్ కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ కలిసి గురువారం గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపర్డెంట్ , రూట్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ,అబ్జర్వర్లకు ,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు, బాధ్యతలపై తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు 18 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 5221 అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నట్లు , పరీక్ష కేంద్ర పరిసరాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని, 10 గంటలకు పరీక్ష కేంద్రం యొక్క గేట్లను క్లోజ్ చేస్తామని నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని తెలిపారు.పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పరీక్ష రాయబోయే అభ్యర్థులు పాదరక్ష లు మాత్రమే ధరించాలని ,

బూట్లతో పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించబోమని తెలియజేశారు.

విజయంతంగా కొనసాగుతున్న సర్జికల్ క్యాంపు

- ఎమ్మెల్యే వంశీకృష్ణ



నవతెలంగాణ - అచ్చంపేట

అచ్చంపేట 100 పడకల ఆసుపత్రిలో ఉచిత సర్జికల్ క్యాంపు విజయవంతంగా కొనసాగుతుందని గురువారం కూడా 18 మందికి సర్జరీ చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. నియోజకవర్గంలో ని ప్రజలకు అందరికీ అందుబాటులో ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. మెగా సర్జికల్ క్యాంపు ద్వారా ఇప్పటివరకు 1230మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. వారందరికీ ఉచితంగా సర్జరీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ లో ఏమైనా పెద్ద సర్జరీలు ఉంటే హైదరాబాదులోని గాంధీ, ఉస్మానియా ఆస్పత్రికి పంపించి సర్జరీ చేపించడం జరుగు తుం దన్నారు. నియోజకవర్గం లోని ప్రజలు ఏ ఒక్కరు కూడా వైద్యపరంగా ఇబ్బంది పడకుండా ఉచితంగా అన్ని రకాల ఆపరేషన్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత సర్జికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అచ్చంపేట ఏరియా హాస్పిటల్

రకాల విభాగాలు, వైద్య సిబ్బంది పారామెడికల్ స్టాఫ్ ను వైద్య పరికరాలను అందుబాటులో ఉంచుతామన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆరోగ్య మంత్రి త్వరలో అచ్చం పేట ఏరియా ఆస్పత్రికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని హామీ ఆమీంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రభు, వైద్య బృందం ఉన్నారు.

లక్ష్మీకాంతా చార్యులును సన్మానించిన ఎమ్మెల్యే మెఘారెడ్డి



నవతెలంగాణ - పెబ్బేరు

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గురువారం రాష్ట్ర డీడీఎస్ఎస్ సహాయ కార్యదర్శిగా అలాగే జ్యోతిష్య రత్న బిరుదు అందుకున్నవనపర్తి జిల్లా డిడిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పీ.వీ.లక్ష్మీకాంతాచార్యులను వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రామన్ గౌడు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామికి నైవేద్యం సమర్పణ



వనపర్తి : గురువారం అమావాస్యను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామి వారికి నైవేద్యాన్ని సమర్పించారు. పెద్ద గూడెం గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, సునీత కుటుంబం ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తిరుమలయ్య గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రతి అమావాస్యకు తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న ఆంజనేయ స్వామి వారి అలయం వద్ద అన్నదాన కార్యక్రమం, భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు జరుగుతూ ఉంటాయని తెలిపారు. భక్తి భావాన్ని పెంపొందించుకునేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద గూడెం గ్రామస్తులు, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు, తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వత్రిక వ్యాధి, నిరోధిక టీకాలు, దీర్ఘకాలిక వ్యాధి నుండి ప్రజలను రక్షించాలి

- డాక్టర్ మైతాలి, నాగరాజు



నవతెలంగాణ - పానగల్

వివిధ రకాల వ్యాధులు రాకుండా ప్రజలను రక్షించాలని పాన్‌గల్ వైద్య అధికారులు డాక్టర్ మైథిలి, నాగరాజు అన్నారు. పాన్గల్ మండలం కేంద్రంలో ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో గురువారం ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందిలతో సమావేశం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్య అధికారులు డాక్టర్ మైథిలి, నాగరాజు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో ప్రజలకు వివిధ రకాల వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు వైద్య సిబ్బందికి వారు సూచించారు. సర్వత్రిక వ్యాధి, దీర్ఘకాలిక వ్యాధి రాకుండా టీకాలు చేయించాలని ప్రజలకు సూచించారు. గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి సురక్షిత కాన్పు ప్రాథమిక కేంద్రంలో చేయించాలని వారు సూచించారుకార్యక్రమంలో సూపర్వైజర్లు సంతోషమ్మ, సుమిన శ్రీ, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ లో ప్రతిభ కనబరిచిన వీపనగండ్ల విద్యార్థులు





నవతెలంగాణ - వీపనగండ్ల

నీట్‌లో వీపనగండ్ల గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరచడం జరిగింది. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జోల్లు గంగన్న, శ్యామల కుమారుడు అఖిల్ 720 మార్కులకు గాను 645 మార్కులు సాధించారు. మేడిపల్లి రెడ్డి నాగేశ్వర్ రెడ్డి, శ్వేత కుమార్తె యామిని రెడ్డి 568 మార్కులు, మునిగొండ గోపి మాధవిల కుమార్తె అఖిల 444 మార్కులు సాధించి ఎంబిబిఎస్‌లో సీటు పొందడానికి సాధించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించడం విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా గతంలో కూడా విద్యార్థులు నీట్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోని పలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లు సాధించడం గర్వకారణమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం మధ్యాహ్నం పలు ఎరువుల దుకాణాలను మండల టాస్క్‌ఫోర్స్ టీం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ ఫర్టిలైజర్, రైతు ఆగ్రో కేంద్రం, సంకల్ప రైతు కేంద్రంలో దుకాణాలలోనీ లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, తదితర వివరాలను పరిశీలించారు ఈ సందర్భంగా విత్తనాలు విక్రయించే డీలర్లు నాణ్యమైన విత్తనాలు రైతులకు విక్రయించాలని, కల్తీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయం మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్ట్రక్టర్ జయమ్మ, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి పడక మంచం వితరణ



నవతెలంగాణ - ఆత్మకూరు

మండల పరిధిలోని తిపుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గురువారం రేచింతల గ్రామ మాజీ సర్పంచ్ వి.మురళీధర్ రావు కుమారుడు వి.లక్ష్మణరావు ఆస్పత్రి రోగులకు పడకలు లేక ఇబ్బందిగా ఉండేది, అందుకు గాను ఆయన ఆధునిక పడక మంచం ఆస్పత్రికి బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది లక్ష్మణరావును అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ శరత్, సురేష్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆరోగ్య మిత్ర రాములు, డేటా ఎంట్రీ ఆపరేటర్ సురేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

- పట్టణంలోని ఏడో వార్డు ప్రజల వినతి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఏడో వార్డు నందు ఇళ్ల మధ్యలో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు. వార్డులోని ఉర్దూ మీడియం పాఠశాల దగ్గర డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఇళ్ల మధ్యలో అసంపూర్తిగా నిర్మించిన డ్రైనేజీ పూర్తి చేయకుండా వదిలేయడం జరిగిందని, ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్‌కు స్థానిక కౌన్సిలర్ విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కావున ఇట్టి కాలనీలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

లాభసాటి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

రైతులు అధిక దిగుబడులు సాధించి లాభసాటి వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి సూచించారు. గురువారం జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన 3, 4వ స్థాయి సంఘం సమావేశాలకు జడ్పీ చైర్మన్ అధ్యక్షత వహించారు. 3వ స్థాయి సంఘ సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖలపై చర్చ జరుగగా నాల్గవ స్థాయి సంఘ సమావేశంలో విద్యా వైద్యం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో చాలా సారవంతమైన భూములు, వ్యవసాయానికి అనువైన వాతావరణం ఉంటుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రైతులు అధిక దిగుబడితో పాటు లాభసాటి వ్యవసాయం చేసేవిధంగా రైతులను అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో వ్యవసాయం చేసే రైతులు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని, దీనిని అధిగమించడానికి విద్యార్థులను క్షేత్రస్థాయిలో వ్యవసాయంపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే తరం యువత వ్యవసాయాన్ని ఆధునిక సాంకేతికతతో లాభసాటి వ్యవసాయం చేసేవిధంగా ఇప్పటి నుంచే చొరవ తీసుకోవాలని సూచించారు. పామాయిల్, పప్పు ధాన్యాలు, కూరగాయలు వంటి పంటల వైపు రైతులను మళ్లించాలని అందుకు రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి కొయ్యలను కాల్చకుండా సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవాలని సూచించారు. భూసారం పెంచి, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ ఉత్పత్తులలో దేశం స్వయం సమృద్ధి సాధించే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోకుంటే 11 నుండి 12 శాతం వడ్డీ వేస్తారని దానితోపాటు సిబిల్ స్కోర్ పడిపోయి బిడ్డల చదువులకు సైతం బ్యాంకులు రుణాలు ఇవ్వరన్నారు. అందువల్ల వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేయించాలని ఇందుకు బ్యాంకులు సైతం ముందుకు వచ్చి వడ్డీ తీసుకొని రుణాలు రెన్యువల్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. పంటల బీమాపై రైతులకు అవగాహన కల్పించి అన్ని పంటలకు భీమా చేయించాలన్నారు. వనపర్తిలో కూరగాయలు నర్సరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వచ్చే హరితహారం కోసం సన్నద్ధం కావాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఉన్న వనరులతో రైతులకు మేలు చేయాలని సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, జెడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, పెద్దమందడి జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, ఆత్మకూరు జడ్పీటీసీ శివరంజని, జిల్లా వ్యవసాయ అధికారి డి.చంద్రశేఖర్, ఉద్యానవన జిల్లా అధికారి సురేష్, మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, పశు సంవర్ధక శాఖ అధికారి కే.వేంకటేశ్వర రెడ్డి, భూగర్భ జలాలు అధికారి మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు



నవతెలంగాణ - వనపర్తి

ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉపాధిలో వ్యవసాయ కూలీలు పనిచేసిన 5 వారాల బకాయి కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని వనపర్తి జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు యస్.రాజు అధ్యక్షతన కూలీలతో ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా జిల్లాలో రోజువారీగా వేలాది మంది పనులు చేస్తున్న ఐదువారాల కూలీ భాకాయి డబ్బులను నేటికీ కూలీలకు ఇవ్వలేదన్నారు. ఏప్రిల్, మే నెలలో తీవ్ర ఎండల్లో పనిచేసినా, గతములో మాదిరిగా సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వడం లేదన్నారు. పద్దెనిమిది సంవత్సరాల నుండి కుటుంబానికి వంద రోజులే పనికల్పిస్తున్నారని తెలిపారు. ఇవి సరిపోవడంలేదన్నారు. ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉపాధిలో రోజు కూలీ ఆరు వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మేట్ల వ్యవస్థ రద్దు చేయటం వలన పనికి వెళ్లే కూలీల సంఖ్య తగ్గిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పనిలో పెట్టిన కొత్త పద్ధతులతో కూలీలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.దేవన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, శంకర్, జి.శంకరయ్య, నిరంజన్, అలివేల తదితరులు పాల్గొన్నారు.

వేతన తిప్పలు తప్పవా?

- జనరల్ ఆస్పత్రి కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్
- ఎమ్మెల్యే టి.మెగా రెడ్డికి ఏఐటీయూసీ వినతి



నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రి కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అంబియన్స్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ప్రతినిధి బృందం గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు టి.మెగా రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీపై విచారణ పేరుతో ఆస్పత్రి కార్మికుల వేతనాలు అందించడంలో తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారని అన్నారు. సంబంధిత అంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులను అనేక పర్యాయాలు అడుగుతున్న దాటా వేసే సమాధానం చెబుతున్నారన్నారు. మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే కార్మికుల జీవనం సాగేది ఎలా అన్నారు. కార్మికులు స్థితి అడక్ కత్తెరలో పోకల మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిన కార్మికులకు వేతనాల తిప్పలు తప్పడం లేదన్నారు. విచారణకు వేతనాలకు సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కురుమయ్య కొండన్న తదితరులు పాల్గొన్నారు..

ప్రైవేటు విద్యా సంస్థల వ్యాపారాన్ని అరికట్టాలి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాదర్ పాష

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నాయని, ఈ విద్యాసంస్థల వ్యాపారాన్ని అరికట్టాలని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాదర్ పాష గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష డిమాండ్ చేశారు. రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేస్తామనిచెప్పారని గుర్తు చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను ఆయా మండలాల శాఖల అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలు గత సంవత్సరం రిజల్ట్ ప్రకారంగా ఓచర్లు బోర్డు పెట్టుకొని చలామణి అవుతున్న ప్రైవేటు విద్యా సంస్థలపైన ప్రభుత్వం నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారం గాన్ని బలోపేతం చేయాలని ప్రైవేటు విద్యా సంస్థల చేస్తు న్న ఫీజుల దోపిడిని అరికట్టే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాల న్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యరంగం బలోపేతానికి ప్రభు త్వం పాఠశాలలు, కళాశాలలు సంక్షేమ హాస్టల్ యూనివర్సి టీలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్య ప్రమాణాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు యువకుల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు లాప్టాప్‌లు మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యార్థులకు ప్రభుత్వం విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ఫీజులను నియంత్రించాలని వారిపై కఠిన చట్టాలు అమలు చేసి నిబంధనలు పాటించని విద్యా సంస్థలను జిల్లా అధికారులు కలెక్టర్, డీఈఓలు తక్షణమే స్పందించి సీజ్ చేయాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో మండలాల్లో విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని ఖాదర్పాషా హెచ్చరించారు.



బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి







నవతెలంగాణ - పానగల్

మండలంలోని దావాజిపల్లి, దావాజీపల్లి తండాలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అనంతరం గ్రామ సమీపంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న పని ప్రదేశానికి సందర్శించి ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు మధ్యా హ్నం భోజనం, ఏకరూప దుస్తులు, టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ ఉచితంగా ఇవ్వను న్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ ఎమ్ భద్రు, మాజీ సర్పంచ్ వెంకటయ్య,ఉపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్, రాములు, ఆస్మనాజ్, సిఆర్పిలు గోవింద్, భార్గవి, రమా దేవి, ఐఆర్పీ సంతోష్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సర్కార్ బడిలో మీ పిల్లలను చేర్పించండి ప్రైవేట్ పాఠశాలలో పిల్లలను పంపకండి అంటూ పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతేపల్లి పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవి కుమార్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో మీ పిల్లలు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో పంపండని తల్లిదండ్రులు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్యను అందించడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రతి తల్లిదండ్రులతో పాటు ప్రజా ప్రతినిధులు యువతి యువకులు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమంలో ఆ పాఠశాల మాజీ సర్పంచ్ శాంతమ్మ ప్రధానోపాధ్యాయులు బిచ్చ నాయక్, రవీందర్ రెడ్డి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యా నాయక్, కేతుపల్లి ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాలలో పిల్లల తల్లిదండ్రుల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బడి బయటి పిల్లలను బడిలో చేర్పాలని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను బడిలో చేర్పాలని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించడం, అంగన్వాడీ కేంద్రాలలో చెట్లు నాటడం, డబ్బులు ఎందుకు దండగ అంగన్వాడీ ఉండగా అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అంగన్వాడీ టీచర్లు, ప్రభావతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : బడి ఈడు పిల్లల్ని పనులకు పంపించకుండా, బడిలో చేర్పించాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి, వీపనగండ్ల, తూముకుంట గ్రామాలలో జడ్పీహెచ్ఎస్, ఎంపీఎస్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌ల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో దుస్తులుతోపాటు మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులు, కల్పిస్తూ నాణ్యమైన బోధన అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలను బలవంతం చేసేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలను ఎంపిక చేసి పాఠశాలలను అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ప్రభుత్వం అందిస్తుందని ఎంఈఓ జయరాములు గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంఆర్సీ పెబ్బేరు నందు బడిబాట ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అందరు హెచ్ఎం, ఉపాధ్యాయులు ఏఏపీఎస్ చైర్పర్సన్, మెంబెర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మెంబెర్స్‌తో తల్లిదండ్రులను కలిసి పిల్లలకు ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలను విస్తృతంగా తెలియజేసి నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అందుతుందని క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని అవగాహన కల్పిస్తూ, అంగన్వాడీ పిల్లలను, నెవర్ ఎన్రోల్డ్, డ్రాప్ ఔట్ పిల్లలను గుర్తించి బడి ఈడు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్చే విధంగా అందరి సహకారం తీసుకొని బడిబాట ఉద్దేశాన్ని తల్లిదండ్రులకు తెలియజేసి పెద్ద మొత్తంలో స్కూల్ఏజ్ పిల్లలను బడిలో చేర్పించాలని, 6 నుండి 19 వరకు ఉన్న బడిబాట యాక్టివిటీస్ జరుపుతూ దిగ్విజయం చేయాలని ఉమ్మడి మండల ఎంఈఓలు, జయరాములు హెచ్ఎంలను కోరనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు పెబ్బేరు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్ రావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు పెబ్బేరు ఉపాధ్యాయ బృందం ఎస్.వరప్రసాదరావు, బీసన్న, నాగేంద్రం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యురాలు ఆశాజ్యోతి, మెప్మా కో-ఆర్డినేటర్ రాధ, ఏపీవో మధుసూదన్ రెడ్డి, ఏపీపీ కవిత, అంగన్వాడీ కార్యకర్త భారతి, ఎమ్మార్సీ కంప్యూటర్ ఆపరేటర్ అశోక్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ వెంకటేష్, సీఆర్పీలు శంకర్, మహేష్, అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జూన్ 07, 2024 | www.navatelangana.com



ముఖ్యమంత్రిని కలిసిన సింగిల్ విండో చైర్మన్

నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలానికి చెందిన సింగిల్విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి గురువారం హైదరాబాదులో ముఖ్యమంత్రినీ యనుమల రేవంత్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వంగూరు మండలం పై మీరు ప్రత్యేక దృష్టి సాధించి ఒక బ్యాంకుని మంజూరు చేయించగలరని వారి దృష్టికి తీసుకువెళ్లారు. మరియు ఇతర అభివృద్ధి పనులపై చర్చించారు.

తెలుగుదేశం పార్టీ చరిత్రక విజయం

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల

నవతెలంగాణ-కందనూలు



ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల్లో తెలు గుదేశం పార్టీ కూటమి 164 సీట్ల తో అఖండ విజయం చరిత్రలో నిలిచిపో తుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అహంకారానికి నియంత పాలనకు చెంప పెట్టని తెలిపా రు. పార్టీ అధినేత చంద్రబాబు నాయు డు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా అధినేత కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో చంద్రబాబు నాయుడు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని తెలుపు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలం గాణలో తెలుగుదేశం పార్టీ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇంతటి ఘన విజయంతో తెలుగుదేశం కూటమిని గెలిపించినందుకు ప్రజలకు కూటమి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు తర్వాత చంద్రబాబు నాయుడు తెలంగాణ తెలుగుదేశంను ఫోకస్ చేయబోతు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ పునర్మానంపై దృష్టి పెడతా రన్నారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీల ఏర్పాటు త్వరలో చేసి పార్టీని బలోపేతం చేయాలని చెప్పేసి చంద్ర బాబు నాయుడు తెలిపారన్నారు. రాబోయే రోజుల్లో కూడా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి తెలంగాణలో పసుపు జెండా ఎగరేసి తెలుగుదేశం పార్టీ తరపున ప్రభు త్వాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు.

8న దిక్కార కవితా సంకలనం ఆవిష్కరణ

నవతెలంగాణ-కందనూలు

ఈ నెల 8న హైదరాబాద్, రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో దిక్కార, మహా త్మ జ్యోతిబాపూలే స్ఫూర్తి కవిత్వం ఆవిష్కరణ సభ జరగుతుందని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి పి.వహీద్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'నెలపొడుపు' సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధర్యంలో ఈ నెల 8న శనివారం ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం హాజరై పుస్తకాన్నీ ఆవిష్కరిస్తారని తెలిపారు. చరిత్రకారులు సాహిత్య విమర్శకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ ఈ సభకు సభాధ్యక్షత వహిస్తారు. విశిష్ట అతిథులుగా ఎంఎల్సీ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న, రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, కవి, విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, కవి, విమర్శకులు డా.బి.ప్రసాదమూర్తి, కవి, రచయిత్రి విశ్రాంత అధ్యాపకులు డా. ఏ.జయంతి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్‌లు ప్రసంగిస్తారని, కవి, కథకులు పి.వహీద్ ఖాన్ సభకు ఆహ్వానం పలుకుతారని, కవి, రచయిత ఆమ్ గోత్ వెంకట్ పవార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, రచయితలు, బహుజన బంధుమిత్రులు తప్పక హాజరు కవాలని కోరారు.

అధికారుల నిర్లక్ష్యం పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-కందనూలు

అధికారుల పర్యవేక్షణ లేకపోవడం గుత్తిదారుకు ఆడిందట పాడిన పాటగా మారింది. పనులు నాణ్యతగా లేకపోవడంతో మూడు నాలుగు ముచ్చటగా మారి గడవకముందుకే నాణ్యతలేని కూడా కూలిపోయింది. నాణ్యతతో ప్రమాణాలు పాటించకపోవడంతో గోడ అనేది కూలిపోయింది. సమ్మదిత అధికారులు స్పందించి గుద్దదారి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కూలిపోయిన కాంపౌండ్ నెలికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో కూలిపోయిన ప్రహరీ గోడ సంవత్సరం కాకముందే కూలిపోవడంతో రూ.33లక్షల పెట్టి కాంపౌండ్ వాల్ నిర్మించిన తర్వాత ఇలా బయటపడ్డ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రహరీ గోడ నిర్మాణం సమయంలో అప్పటికే పలు ఆరోపణలు. పట్టించుకోని కళాశాల ప్రిన్సిపాల్ సమాచారం కోసం అడుగుతే ఫోన్ చేసి అడుగుతే తన ఇష్టానుసారంగా జవాబు ఇవ్వడం జరిగింది. తక్షణమే అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ సుల్తాన్‌ని సస్పెండ్ చేయాలని కోరుతూ, సంబంధిత అధికారులు ఇట్టి విషయం పై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూన్న పట్టణ ప్రజలు, తక్షణమే అక్కడున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోని ఒక సమస్యను పరిష్కరించే విధంగా ఉండాలని కోరాం. ఎందుకంటే ఆ ఒక కళాశాల లో కో-ఎడ్యుకేషన్ కావడంతోటి అమ్మాయిలు, అబ్బాయిలు ఉంటారు. కాబట్టి అమ్మాయిలకు రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఆ ఒక్క కాంపౌండ్ వాల్ కూలిపోవ డంతో అమ్మాయిలకు రక్షణ విషయంలో ఏదైనా జరగరాని జరుగుతే దీని బాధ్యత అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ ఈ గోడను నియమించిన పంచాయతీరాజ్ ఏఈకి మీద పడతది. కాబట్టి తక్షణమే సమస్యను పరిశీలించాలని కోరుతున్నాం.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-తాడూర్



ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి తాడూరు మండల పరిధిలోని మాదారం సిర్సవాడ మధ్యలో రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న వ్యక్తి బైక్ పై కిందపడి మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మృతుడు ఐతోలు గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి పెద్ద కుమారుడు రాజశేఖర్ రెడ్డి వయసు 32 సంవత్సరాలు ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలియవలసి ఉందని ఎస్సై మహేష్ తెలిపారు.

జాతీయస్థాయిలో పథకాలు సాధించాలి

- అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్

నవతెలంగాణ-కందనూలు



ఈనెల 6, 7 తేదీలలో హనుమకొండ జిల్లాలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన అథ్లెటిక్స్ స్టేడియంలో 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు జాతీయస్థాయిలో పథకాలు సాధించాలని వారు పిలుపుని చ్చారు. గత నెల 19వ తేదీన కల్వకుర్తి సమీపాల గల సీబీఎం కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులకు ఎల్లవేళలా అందుబాటులో అసోసియేషన్ వాళ్లకు ఉండి గ్రామీణ క్రీడాకారులను ప్రతిభలో గుర్తించి వెలికితీయడానికే మేమున్నామ న్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు శుభాశీస్సులు తెలిపారు.

జ్ఞాన గ్రంథాలయం.. సమస్యల నిలయం

- కనీస వసతులు కరువు
- ప్రహరీ లేక ఇక్కట్లు
- పఠన ఆసక్తి యువతకు ఏది..?
- భారత రాజ్యాంగం తెలుగు ప్రతి ఉండాలి
- కొత్త పుస్తకాల జాడేది



నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో కనీస వసతులు లేక గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, సిబ్బంది సైతం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని యువకులు యువజన సంఘాల నాయకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయంలో కనీసం విద్యుత్తు సౌకర్యం కూడా నేటికీ లేకపోవడంతో ఏ పుస్తకాలు ఎక్కడ ఉన్నాయో చూడలేకపోతున్నామని గ్రంథాలయం లోపల కూర్చొని చదువుకోలేక ఆరుబయటకు వచ్చి దినపత్రికలు మాత్రమే చదువుతున్నామని కువాపోతున్నారు. గ్రంథాలయంలో కనీస వసతులు కల్పించాలని సంబంధిత జిల్లా అధికారులకు, ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయినప్పటికీ కనీస వసతుల కల్పన ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అంటున్నారు. గ్రంథాలయానికి ప్రభుత్వం నియమించే గ్రంథపాలకుడు లేక ఏళ్ల తరబడిగా అటెండర్ గ్రంథాలయాన్ని నిర్వహిస్తోందని విద్యపై ఆసక్తి కలిగిన వారి పట్ల ఇది చిన్నచూప అంటూ పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గ్రంథాలయం భవనానికి ఎన్నో ఏళ్లుగా ప్రహరీ గోడ నిర్మాణం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిబ్బంది వాపోయారు. మూడు వైపులా కాంపౌండ్ లేకున్నా తూర్పు వైపు ప్రాథమిక పాఠశాల ప్రహరీ దక్షిణం వైపు గ్రామపంచాయతీ ప్రహరీ ఉత్తరం వైపు ఆర్టీసీ బస్టాండు ప్రహరీ ఉన్నప్పటికీ పడమర వైపు ప్రహరీ లేకపోవడంతో రాత్రి సమయాల్లో మందు బాబులకు తాగడానికి, పందులకు విహరించడానికి స్వైర విహారంగా మారిందని ఉదయాన్నే తామొచ్చి శుభ్రం చేసుకుంటున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ గోడ ఒకవైపు మాత్రమే నిర్మించినట్లయితే తాము ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కోలేమని సంబంధిత జిల్లా స్థాయి గ్రంథాలయ అధికారులకు ఎన్నో సందర్భాలలో విన్నవించి నప్పటికీ, ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రజలు స్పందించి ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు. గ్రంథాలయంలో ఒకప్పుడు ఎప్పుడు కిక్కిరిసి చదువుకునేందుకు యువకులు పాఠకులు అధిక సంఖ్యలో వచ్చే వారని.. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో యువకులు గ్రంథాలయానికి రావడం లేదని ఇందుకు మరెన్నో కారణాలు ఉన్నాయంటున్నారు. యువకులు ప్రధా నంగా చదువు పట్ల పఠనాశక్తి పట్ల ఆసక్తి చూపడం లేదని ప్రస్తుతం సెల్‌ఫోన్లు చేతులో పట్టుకొని 24గంటలు అదేపనిగా చూస్తున్నారని, చదువుకునేందుకు గ్రంథాలయాలకు రావడం లేదని, దీంతో గ్రంథాలయాలకు రాకపోవడంతో పాటు పఠనాశక్తి తగ్గి యువతలో ఏకాగ్రత లేకుండా పోతుందని, పలువురు మేధావులు చదువుకున్న వారు అభిప్రాయపడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రంథాలయం మండల కేంద్రంలో ఉన్నప్పటికీ భారత రాజ్యాంగ ప్రతిని తెలుగులో ఉంచాలని ఎంతోకాలంగా అడుగుతున్నప్పటికీ ఇప్పటికీ భారత రాజ్యాంగాన్ని ఉంచడం లేదని పాఠకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. భారత రాజ్యాంగాన్ని తెలుగు ప్రతిని గ్రంథాలయంలో ఉంచినట్లయితే పాటకుల సంఖ్య పెరిగేదని రాజ్యాంగం పట్ల గౌరవం విలువలు, చట్టాలు గురించి తెలుసుకునే వారమని పలువురు అభిప్రాయపడుతున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ యొక్క భారత రాజ్యాంగాన్ని వెంటనే తెలుగులో ప్రజలం దరూ చదువుకునేలా అందుబాటులో గ్రంథాలయంలో ఉంచాలని పాఠకులు కోరుతున్నారు. గ్రంథాలయంలో ఎంతో కాలపు పురాతన పుస్తకాలు ఇప్పటికీ ఉన్నాయి. కానీ ప్రస్తుత కాలానికి సంబంధించిన కొత్త కొత్త పుస్తకాలు రావడం లేదని పాఠకులు అంటున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నో పుస్తకాలు కూడా ప్రచురణ జరుగు తున్నప్పటికీ గ్రంథాలయానికి మాత్రం కొన్ని పుస్తకాలు మాత్రమే వస్తున్నాయని అన్ని పుస్తకాలు వస్తే ఇంకా బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రంథాలయ శాఖను ప్రక్షాళన చేసి కనీస వసతులు మౌలిక సదుపాయాలు కల్పించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నేను ఫ్యాను డొనేట్ చేస్తా..



గ్రంథాలయంలో కరెంటు వసతి ఉన్నట్లయితే నేను ఒక ఫ్యాను డొనేట్ చేస్తాను. గ్రంథాలయంలో కరెంటు వసతి లేక ఎంతోకాలంగా నేను చేద్దామనుకున్న పని రావడం లేదు. కావున సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలోని గ్రంథాలయానికి విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

- తమటం విజయకృష్ణ, పాఠకుడు, బల్మూరు.

నేను రెండో ఫ్యాను ఇప్పిస్తాను..



ఎన్నో సందర్భాలలో జిల్లా అధికారులకు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు గ్రంథాలయంలో కరెంటు వసతి కల్పించాలని కోరా ను. కానీ ఎవరు స్పందించకపోవడమే నేను ఒక ఫ్యాను దాతగా ఉండలేకపోయాను. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రంథాలయంలో విద్యుత్ సౌకర్యం కల్పించినట్లయితే నేను ఒక ఫ్యాను ఇప్పిస్తాను.

- పాతుకుల సురేష్, పాఠకుడు, బల్మూరు.

'చదువు.. చదివించు.. చదువుకై నిలువు.. అని చదువు ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు అంటే. అదే చదివిన వాళ్లను బోధించు.. సమీకరించు.. పోరాడు.. అని భారత రాజ్యాంగ నిర్మాత, పితామహుడు అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యొక్క సూక్తి. ఆ క్రమంలోనే గ్రామ గ్రామాలలో పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు.. అదేవిధంగా పట్టణాలలో యూనివర్శిటీలు, టెక్నికల్ కళాశాలలు వెలిశాయని భావించవచ్చు. చదువు యొక్క ప్రాముఖ్యతను, చదువుతోనే జీవన విధానం మారుతుందని భావించిన వారు ఉన్నారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు, చదువుకున్న మహిళ దేశానికి వెలుగు, అక్షరాలే లక్ష వరాలు అంటూ వయోజన విద్య ప్రాయోజిక విద్య, అంటూ రాత్రి బడులు, వయోజన విద్య కేంద్రాలు, మళ్లీ బడికి పేరుతో మరోసారి డ్రాప్ అవుట్ నిర్మూలన వంటి ఎన్నో కార్యక్రమాలు చదువు యొక్క ప్రాముఖ్యతను గతంలో ప్రభుత్వాలు చదువుకు ప్రాముఖ్యతను ఇచ్చాయి. అలాంటి క్రమంలోనే మండలానికి ఒక గ్రంథాలయం అందుకు తగిన వనరులు చదువుకు ప్రాముఖ్యత అని చెప్పవచ్చు. నేడు గ్రంథాలయాల పట్ల ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి' అంటున్న ప్రజల మనోభావాలు

లైబ్రరీను నియమించాలి..



గత ఐదారేండ్లుగా లైబ్రేరియన్ లేక అటెండర్ లైబ్రేరియన్ విధులు నిర్వహిస్తుంది. రెగ్యులర్గా లైబ్రరీయన్‌ను వచ్చినట్లయితే గ్రంథాలయానికి పాఠకుల సంఖ్య పెరుగుతుంది. కానీ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని నేను ఎన్నో సందర్భాలలో ఫిర్యాదు చేశానని అందుకు తగిన ఆధారాలు నా వద్ద ఉన్నాయి. కావున అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రెగ్యులర్ గ్రంథపాలకున్ని నియమించాలి.

- గణేష్, పాఠకుడు, బల్మూరు

మతోన్మాద విధానాలపై రాజీలేని పోరాటం

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



ప్రజలను మభ్యపెట్టే మతోన్మాద విధానాలపై రాజులేని పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కొల్లాపూర్ మండలం, సింగోటం గ్రామంలో రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేసే ప్రయత్నం రాజకీయ పార్టీలు చేస్తున్నాయన్నారు. మతోన్మాదంతో రాజకీయం చేసిన బీజేపీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి ప్రజలు చెప్పారన్నారు. మెజార్టీ మతోన్మాదమైన మైనారిటీ మతోన్మాదమైన దేశ అభివృద్ధికి ప్రమాదకరమన్నారు. మతోన్మాదం ప్రజల మధ్య చీలికలు తెస్తుందని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం ప్రాంతీయతత్వం మనిషికి మత్తుమందు లాంటిదని వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. కులం, మతం ప్రాంతీయతత్వానికి విరుగుడు మార్క్సిజమేనన్నారు. మార్క్సిస్టు దృక్పథంతో ప్రజలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, ఆర్.శ్రీనివాస్, ఆంజనేయులు, మండల కార్యదర్శి బుర్గం శివవర్మ యాదవ్, జిల్లా నాయకులు ఈశ్వర్, తారాసింగ్, కిరణ్, సలీం, జల్లాపురం సురేందర్, రాజు, సంజు, కార్తీక్, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

అంచలంచలుగా ఎదిగిన మల్లు రవి

- 26 ఏళ్ల తర్వాత మళ్లీ ఎంపీగా ఎన్నిక

నవతెలంగాణ-కల్వకుర్తి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ మల్లురవి అంచలంచెలుగా ఎదిగారు. 1998లో ఓడిపోయి తిరిగి 26 ఏళ్ల తర్వాత ఆయన ఎంపీగా గెలుపొందారు. 1950లో ఖమ్మం జిల్లా లక్ష్మీపురం గ్రామంలో జన్మించిన ఆయన గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. 1982లో డాక్టర్ రాజా బస్సీని వివాహం చేసుకున్నారు. మల్లు రవికి కూతురు, కుమారుడు ఉన్నారు. 1980లో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన వార్డు మెంబర్‌గా గెలుపొంది ఉపసర్పంచ్‌గా పని చేశారు. 1982లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం డాక్టర్స్ వింగు కన్వీనర్‌గా పని చేశారు. ఆయన సోదరుడు మల్లు అనంత రాములు మరణించిన అనంతరం 1991లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎంపీగా గెలుపొందారు. 1996 లో మరోసారి ఎంపీగా గెలుపొందారు. 1998లో జరిగిన ఎన్నికలలో ఆయన ఓటమి చెందారు. 2008లో తెలంగాణ ఉద్యమం సమయంలో జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009, 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలలో జడ్చర్ల నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని రోజులు ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవి పని చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి ఎంపీగా గెలుపొందారు.



పిడుగు పడి మహిళ మృతి

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బేగరి జంగమ్మ(47) పిడుగు పడి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. జంగమ్మ భర్త కృష్ణయ్యతో కలిసి గురువారం ఉదయం వ్యవసాయ పొలంలో పత్తి విత్తనాలు నాటేందుకు పొలం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం లో పిడుగు పడి జంగమ్మ అక్కడికక్కడే మృతిచెందగా భర్త కృష్ణయ్య అపస్మారక స్థితికి చేరుకున్నారు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న కృష్ణుడు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అకాల వర్షం కారణంగా మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కోరారు.



ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..

- నీట్ ఫలితాలలో సత్తా చాటిన ఊర్కొండ కీర్తి.
- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని.. కన్నవారికి, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన దార అరుణ ప్రసాద్ దంపతుల కూతురు దార కీర్తి నిట్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి 539 మార్కులు సాధించి దేశ స్థాయిలో ర్యాంక్ సాధించి సత్తా చాటిన సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు గ్రామ యువకులు కీర్తిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందు కొనసాగాలని అందరూ కోరారు. కార్యక్రమంలో ఊర్కొండ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, మాజీ ఉప సర్పంచ్ కంఠం యాదయ్య, టీజేఏసీ మండల అధ్యక్షుడు ఆలకుంట శంకర్, కాంగ్రెస్ నాయకులు బండి భాస్కర్, విజేందర్, భగవంతు, నవీన్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే దొరుకుతుంది

- ప్రధానోపాధ్యాయులు సి.వి.రావు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

బడిబాటలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పెంట్లవెల్లి ఉపాధ్యాయ బృందం నరసింగరావుపల్లి, రామపురం గ్రామంలో తల్లిదండ్రులను కలిసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి నాణ్యమైన విద్య మరియు మధ్యాహ్న భోజనం ఉచిత దుస్తువులు, స్కాలర్షిప్ మరియు హాస్టల్ వసతులను, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటి పుస్తకాలు తదితర అంశాలకు గురించి తల్లిదండ్రులకు వారు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యను బోధిస్తారని తమ యొక్క పిల్లలను అనవసరంగా వేలు వేలు పోసి ప్రవేట్ స్కూల్ లకు పంపవద్దని వారు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సివి రావు, ఉపాధ్యాయులు అల్వాల అర్జున్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, మధు శర్మ, మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కబేలాలకు ఆవులను తరలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-యాచారం

అనుమతి లేకుండా అక్రమంగా ఆవులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్ నారాయణ హెచ్చరించారు. గురువారం యాచారం పోలీస్ స్టేషన్ ముందు అక్రమంగా తరలిస్తున్న ఆవులను పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా అనుమతి లేకుండా టీఎస్ 05 జెడి 1506 ఉన్న డీసీఎం వాహనంలో 11 ఆవులు, మూడు ఆవు దూడలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు రమేష్, కె. నరేందర్, డ్రైవర్ శివలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అనంతరం స్వాధీనం చేసుకున్న ఆవులను హైదరాబాద్‌లోని గోషాలకు తరలించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఆవులను రవాణా చేస్తే కేసు నమోదు చేసి జైల్లో పెడతామని హెచ్చరించారు. ఆవులను డీసీఎంలో హింసించుకుంటూ తీసుకెళ్తున్నారని వివరించారు. మాల్ సెంటర్‌లో చెక్‌పోస్టు ఉందని, ఎప్పటికప్పుడూ ఆవులను రవాణా చేయకుండా తనిఖీలు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

నవ తెలంగాణ - ఊట్కూర్



మండలం కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ గురువారం తనిఖీ చేశారు. డీలర్ దుకాణాలలో రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విత్తనాలు ఎటువంటి కొరత లేదన్నారు. డీలర్లు పత్తి విత్తనాలు తగినంత అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్‌రెడ్డిని ఒక దుకాణానికి చెందిన డీలర్ సన్మానించారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..
అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ - నారాయణపేట

2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మొహమ్మద్ రియాజ్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను గురువారం విడుదల చేశారు. గత విద్యాసంవత్సరం వార్షిక ఫలితాల్లో విద్యార్థులు మార్కులు సాధించిన వివరాలు, కళాశాల విశేషాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇస్తున్న ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రస్తావించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలలో తమ పిల్లలకు అడ్మిషన్లు ఇప్పించి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రిన్సిపాల్ పి.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ, తెలుగు, ఇంగ్లిష్ మీడియం గ్రూపులు ఎంపీసీ, బైపీసీ , సీఈసీ, హెచ్ ఈ సీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన లెక్చరర్లు ఉన్నారని తెలిపారు. కళాశాలలో ప్రవేశానికి ఎలాంటి రుసుము లేదని, ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా అందజేస్తామని , స్కాలర్‌షిప్‌ను నేరుగా విద్యార్థి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కరపత్రం స్పాన్సర్ డాక్టర్ రెహమత్ ఖురేషి, సయిూద్ అహ్మద్ తాజ్, మున్సిపల్ సభ్యుడు యు.మహేష్, విద్యార్థి నాయకుడు ఫయాజ్ అహ్మద్ ఖురేషీలను ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

- ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూ ర్

సమిష్టిగా ప్రభుత్వ పాఠశాలలను బలపేతం చేద్దాం అని నిల్‌గుర్తి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం గురువారం నుంచి ప్రారంభమైన బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎం పీ యూ పీఎస్ పాఠశాలలో గ్రామమహిళా సంఘం సభ్యులు, అంగన్‌వాడీ టీచర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ అన్ని రకాల సౌకర్యాలు, వసతులు, అనుభవము కనిగిన ప్రభుత్వ పాఠశాలలో మి పిల్లల్ని చేర్పించి వారి భవిష్యత్‌కు దారులు చూపాలని, ప్రైవేట్ పాఠశాలలోని పై ఆర్భటాలు చూసి మోసపోవద్దు అని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో కేవలం విద్యతో పాటు సంపూర్ణ అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఇక్కడ ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్‌తో పాటు ఆహారం, రాగి జావా, నోట్ పుస్తకాలు, వర్క్ షీట్స్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలు వెలికితీయడానికి అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, ఉపాధ్యాయులు పద్మా, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కన్మనూర్‌లో బడిబాట ర్యాలీ



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు.. కన్మనూర్ ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, బడి బాట ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సదన్‌రావు మాట్లాడుతూ బడి మనదే, బాధ్యత మనదే, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను బడిలో చేర్పించాలని, 14 సంవత్సరంలోపు పిల్లలందరూ బడిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు కే శివమ్మ, భాగ్యలక్ష్మి, కాంప్లె క్స్ పాఠశాల ప్రదా నోపాధ్యాయులు లక్ష్మి, నవీన్, శ్రీలత, వెంకట్ రెడ్డి, బస్వంత్ రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు కళ్యాణి, వసంత ,ప్రభావతి, గ్రామపెద్దలు, విద్యార్థుల, తల్లిదండ్రులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో బడిబాట ర్యాలీ నిర్వహించారు.

నాసిరకం విత్తనాల అడ్డుకట్టకు చర్యలు

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాసిరకం విత్తనాలను అరికట్టి, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వానాకాలం పంట సీజన్, విత్తనాలు ఎరువుల లభ్యత తదితర అంశా లపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహి ంచారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో దాదా పుగా 4.25 లక్షల ఎకరాలలో ఈ వాన కాలంలో పంట సాగవు తుందని అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఇందు కు అవసరమైన విత్తనాలు , రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో మంచి వర్షాలు కురిసినందున ఈ వాన కాలంలో రైతులు తమ పొలు దున్ని విత్తనం వేసుకోవడానికి సన్నద్ధమ వుతున్న తరుణంలో రైతులు కొన్ని సూచనలు చేయడం జరగాలన్నారు. రైతులు లైసెన్సు కలిగిన విత్తన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అలాగే కొనుగోలు చేసిన విత్తనాలకు వివరాలతో కూడిన రసీదు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. రైతులు ఆ రసీదును, విత్తనము కలిగి ఉన్న ప్యాకెట్ను అలాగే కొన్ని విత్తనాలను కూడా తమ వద్ద దాచి పెట్టుకోవాలని చెప్పినట్లు తెలిపారు. రైతులు మధ్య దళాలను నమ్మి మోసపోకూడదని అలాగే తమ గ్రామాల్లో తక్కువ ధరకు లూజు విత్తనాలు అమ్మ చూపిన వారి దగ్గర తీసుకోకూడదని అలాంటి వారి గురించి ప్రభుత్వానికి వ్యవసాయ అధికారి పోలీస్ వారికి గాని అందజేసిన యెడల వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడు తుందన్నారు. కల్తీ విత్తనాలు రాత్రిపూట గ్రామాల్లో కొంతమంది వచ్చి తక్కువ ధరకు అమ్ముతు ఉంటారు కాబట్టి కల్తీ విత్తనాలు రాత్రిపూట అమ్మే వారి దగ్గర గ్రామాల్లో రైతులు తీసుకోకూడదని సూచించినట్లు తెలిపారు. అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరైనా అక్రమ నిల్వలకు పాల్పడితే చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా లైసెన్సు కలిగిన డీలర్లు అధిక ధరలకు ఎరువులు గాని విత్తనాలు గాని అమ్ముతున్నట్లయితే వారి సమాచారాన్ని జిల్లా వ్యవసాయ అధికారి అక్కడున్న మండల వ్యవసాయ అధికారి తక్షణమే తెలియజేసినప్పుడు వారి పైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బీటీ 2 కలిగిన అన్ని పత్తి విత్తనాల దిగుబడి సమానంగా ఉన్నందున కొన్ని ప్రత్యేకమైన రకముపై రైతులు ఆసక్తి చూపకూడదని అన్నారు. ప్రతి మంగళవారం రైతు నేస్తం అనే కార్యక్రమం మల్దకల్ రైతు వేదిక మరియు ఐజా రైతు వేదికలలో ఉదయం 10 గంటల నుండి మొదలవుతుంది కాబట్టి రైతులు కూడా ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ శాస్త్రవేత్తలు అనుభవం కలిగినటు వంటి రైతులు అలాగే అధికారులు కూడా పాల్గొని రైతులకు మంచి సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా మంచి పంటలు పండించడానికి దోహదపడుతుందని అన్నారు. రైతులు పై విషయాలను గమనించి ఎప్పటికప్పుడు వారికి ఉన్నటువంటి సమస్యలను నివృత్తి చేసుకుంటూ మంచి పంటలు పండించే విధముగా వ్యవసాయ అధికారులు చలన చేపట్టాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట



వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి... ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని, రాజీమార్గమే రాజమార్గమని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జూన్ 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను గురువారం విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 8-6-2024 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉం టే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్న వారు చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని రాజీమార్గం రాజామార్గమని ఎస్పీ తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.



క్రిష్టాలో..

రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దాం

నవ తెలంగాణ - నారాయణపేట

హైదరాబాద్‌లో జరుగు ఉపాధి హామీ రక్షణ కోసం జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఉపాధి కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, జిల్లా కార్యదర్శిక్ గోపాల్ పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. జూన్ 10 న జరుగు ఉపాధి హామీ రక్షణ కై జరుగు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సు కు రాష్ట్ర మంత్రి సీతక్క, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి వెంకట్, రాష్ట్ర అధ్యాక్ష కార్యదర్శులు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధి కూలీలు అధిక సంఖ్యలోపాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా కార్యదర్శి గోపాల్, అధ్యక్షులు బాలప్ప , నాయకులు శివకుమార్, హన్మంతు, బీంపూర్ హన్మంతు, లాలప్ప, దేవప్ప, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

క్రిష్టా : ఈ నెల 10న నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఉపాధి హామీ కూలీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోళ్ళ దేవప్ప పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కృష్ణా మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేసేందుకు పూనుకున్నదని, ఆ చట్టాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి కార్మికులపై ఉన్నదని పేర్కొన్నారు. జూన్ 10న హైదారాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉపాధి హామీ రక్షణ కోసం జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఉపాధి హామీ కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొళ్ళ దేవప్పా పిలుపు నిచ్చారు. రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర మంత్రి సీతక్క , వ్యవసాయ కార్మిక సంఘం అఖిలా భారత కార్యదర్శి వెంకట్, రాష్ట్ర అధ్యాక్ష కార్యదర్శులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఉపాధి రక్షణ కోసం రానున్న కాలంలో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడీ తెచ్చే కార్యక్రమాలు రూపొందించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుంజుతాయప్ప, బాడర్ మారెప్ప, పల్లె పార్వతమ్మ కొంకాల్ రేణుక, బోల్ల సుజాత పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి 47వ జన్మదిన సందర్భంగా మరికల్ మండల కేంద్రంలోని 9 అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో. పట్టణ అధ్యక్షులు హరీష్, కాంగ్రెస్ మహిళా సీనియర్ నాయకురాలు వినీతమ్మ మరికల్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలేమోని రామకృష్ణ , కేటీఆర్ రాము కేడీఆర్ రాము , పీ. రాఘవేంద్ర, జంగిడి శ్రీనివాసులు, జంగిడి రవికుమార్, రఘుపతి రెడ్డి , ట్రైసన్ రఘు, జిగోవర్ధన్ , పోలేముని రాజశేఖర్, బొంత రామకృష్ణ, అంజప్ప, బోయ కన్నా, బోయ వెంకటేష్, మైనార్టీ సెల్ నాయకులు హనీఫ్, సద్దాం, గెస్ , మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బడిబాట కరపత్రాల విడుదల



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని లాల్ మజీద్ ప్రభుత్వ యుపిఎస్ పాఠశాలలో ప్రొ ఫెసర్ జయశంకర్ బడిబాట కరపత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని విడుదల చేశారు. గురువారం నుంచి పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉంటాయని తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రెండు జతల దుస్తులు , పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, భో జన వసతి, గుడ్లు సరఫరా చేయడం జరుగు తుం దని అన్నారు. ప్రతి ఉపాధ్యా యుడు ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ నాగార్జున రెడ్డి, సీఎంఓ రాజేందర్ కుమార్, డీఎస్ఓ హెచ్. భాను ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీర్, ఉర్దూ ఫోరం ప్రెసిడెంట్ అమీరుద్దీన్, సెక్రటరీ అబ్దుల్ గఫర్, ఎండి తఖీ చాంద్, ఫైజల్ అహ్మద్,ఎండి రషీద్, జహీరా దిన్, అబ్దుల్ సలాం, ఖలీల్ అహ్మద్, సభా సుల్తానా, ఖదిజ భాను, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి : ఎమ్మెల్యే

మక్తల్ : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఇవాళ మక్తల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన బడిబాట ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. బడి బాట కార్యక్రమం ద్వారా 6 నుంచి 14ఏళ్ళ బాలబాలికలను పాఠశాలలో చేర్పించాలి అని నినాదాలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ అంగన్వాడీ టీచర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు పంచాయతీ సెక్రెటరీ లను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తు న్నామని గుణాత్మక విద్య అందిస్తున్నారన్నారు. పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదం డ్రులకు వీటి గురించి వివరించి చెప్పాలని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేదీ నుండి 19 తేదీ వరకు ప్రతి రోజూ ప్రతి గ్రామంలో అధికారులతో పాటు పాఠశాల కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఇంటిని సందర్శించి బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, జిహెచ్ఎం, నోడల్ అధికారి అనిల్ గౌడ్, ప్రభు త్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు విత్తనాలు నాటేందుకు సిద్ధం

- దుక్కులు దున్ని చదును చేసి, వానల కోసం ఎదురుచూపులు
- విత్తనాల కొరత లేదంటున్న వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

చెవిలో డివిజన్‌లోని నాలుగు మండలాల్లో రైతులు వానాకాలంలో సాగు చేసే పంటల అంచనాలు కావాల్సిన విత్తనాలపై అధికారులు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఈ ఏడాదిలో 35.920 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారనీ, ఈ పత్తి విత్తనాలు సుమారుగా 1.00. 116 ప్యాకెట్లు అవసరమవుతుందని సంబంధిత అధికారులు అంచనా వేశారు. వివిధ కంపెనీలకు సంబంధించిన 1.74,646 పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. 7.696 ఎకరాల్లో మొక్కజొన్న సాగుకు 61. 569 బస్తాల విత్తనాలు అవసరం ఉండగా, ఇప్పటికే 6.784 ఎకరాల్లో కంది సాగు గాను 20.352 ప్యాకెట్లు విత్తనాలు అవసరమని అంచనాలు సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సీడ్స్ దుకా ణాలను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడూ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి సమస్యలు లేకుండా కృషి చేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువులైన జనులు, జీలుగా విత్తనాలు అందించింది. చేవెళ్ల డివిజన్‌లో 922 క్వింటాల జనుములు, 167.2 జీలుగా విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించారు. పత్తి ప్యాకెట్‌పై ఈ ఏడాది రూపాయలు 54 ధర పెరిగింది. వ్యవసాయ అధికారులు విజిలెన్స్ టీములు నిరంతరం విత్తనాల తనిఖీలు నిర్వహి స్తున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ నిత్యం విత్తనాల కొనుగోలుపై అవగాహనా కార్యక్రమాలతో అవగాహన కల్పిస్తున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ - ఊట్కూర్



ఎస్ బీ ఐ వారి సౌజన్యంతో విడ్స్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల సమైక్య భవనంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఇన్సూరెన్స్ అపి వై. జె జె బి వై. జె జె స్ బి వై సుకన్య సమృద్ధి యోజన పథకాలు, అలాగే ఫైబర్ నేరాలు, మోసాలు తదితర అంశాలపై సీ ఎఫ్ ఎల్ కౌన్సిలర్ ఎస్ కె చాంద్ సుల్తానా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నిర్మల, సీసీ మహిళా సంఘం సభ్యులు , స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అధికారులు సమయం పాలన పాటించడం లేదంటూ బయల సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. మధ్యాహ్నం టైం సమయం అయిన కూడా పోస్టు ద్వారా వ్యవసాయ కూలీలకు డబ్బులు పంపిణీ చేయడం లేదంటూ గట్టులో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు నిరసన తెలిపారు. పోస్ట్ ఆఫీస్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులను కొనసాగించాలి

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు

నవతెలంగాణ - ఉండవల్లి

అల్లంపూర్ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు వెంట నే కొనసాగించాలని పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీక రించాలని ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు జోగులాంబ గద్వాల కలెక్టర్ బీ.సంతోష్‌కి విన్నవించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పునర్ ప్రారంభంకి సిద్ధంగా ఉండడంతో పాఠశాలలోని వసతులు సౌకర్యాలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. రాబోయే వర్షాకాలంలో గ్రామీణ రోడ్లు గుంతల మయంగా మారాయని వాడిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. నియోజవర్గంలో పెండింగ్ పనులను వెంటనే కొనసా గించాలని విన్నవించారు. నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేసి వీలైనంత త్వర లో పనులు పూర్తయి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిం చినట్లు తెలిపారు.



అభివృద్ధిపై.. చర్చ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వల

కలెక్టర్ బీ.ఎం.సంతోష్‌తో ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిలు గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. త్వరలో పాఠశాలలో పున: ప్రారంభ కావడం జరుగుతుందని, పాఠశాలలోని చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రాబోయే వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని గ్రామాలలో సరైన రోడ్డు లేకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు. మట్టి రోడ్డు కొరకు అనుమతులు వేయాలని కోరారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం ద్వారా మాట్లాడి వెం టనే గ్రామీణ ప్రాంతాలలోని అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో కేసీఆర్ గారి నాయకత్వంలో గద్వాల నియోజకవర్గంలో ప్రత్యేక నిధులతో చేపట్టిన వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు పూర్తయ్యే విధంగా ప్రత్యేక నిధులు విడుదల చేసి త్వరగా పనులు పూర్తి చేయాలి. ప్రజల్లోకి ఉపయోగకరమైన వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న..

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరంజ్యోతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరంజ్యోతి , జిల్లా కార్యదర్శి రాజు కోరారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్నేషనల్ విద్యాసంస్థలలో 25శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18 నుంచి 26 వరకు సర్వే చేయడం జరుగుతుందని, వచ్చిన సమస్యలపై సోషల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 27, 28న గద్వాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో కేవీపీఎస్ జిల్లా సామాజిక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో దళితవాడలో అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాజు , జిల్లా కమిటీ సభ్యులు విజయ్ కుమార్ , ఆంజనేయులు , నవరన్న కర్రెప్ప , రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా ..

ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి

- ఎంపీపీ విజెయ్ కుమార్



నవతెలంగాణ - గట్టు

రైతులకు సరిపడా .. ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని ఎంపీపీ విజెయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి, విద్యుత్ ఏఈ మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే వ్యవసాయ సీజన్‌కు రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని కావలసిన విత్తనాలు, ఎరువులను ఇప్పటికే ఇండెంట్ పెట్టి తెప్పించాలని, గ్రామాలలో రైతు వేదికలలో అందుబాటులో ఉండి రైతులకు కావలసిన వ్యవసాయ సూచనలు చేస్తూ రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. విద్యుత్ ఏఈ సిబ్బందిని ఎప్పుడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులకు నాణ్యమైన కరెంటును సరఫరా చేయాలన్నారు. ఏ చిన్న పాటి గాలి వర్షం వచ్చిన కరెంటు సమస్యలు ఎక్కువగా అవుతున్నది కనుక ఆ పరిస్థితి రాకుండా విద్యుత్ సిబ్బంది ముందే తగు జాగ్రత్తలు తీసు కుని, అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. డీడీలు కట్టిన రైతులకు వెంటనే కావలసిన విద్యుత్ మెటీరియల్‌ను ఈ సీజన్ కి అందించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి , మండల పరిషత్ సూపరింటెండెంట్ రఘునందన్ రావు మండల విద్యుత్ ఇంజినీర్ చెన్నయ్య , గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు , బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే ధృడ సంకల్పంతో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ బీ.ఎం.సంతోష్ పేర్కొన్నారు. గురువారం గద్వాలలోని ప్రభుత్వ బాలి కల ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ వరకు విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపీ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. జూన్ 6 నుంచి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమంను జిల్లా యంత్రాగం సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ , ఇంటింటి ప్రచారం చేయాలని , ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన ప్రగతిని వివరించాలన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నాణ్య మైన మధ్యాహ్నం భోజనంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని , బడిబయట పిల్లలను గుర్తించి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేస్తూ రోజు వారి కార్యక్రమాలలో భాగంగా 7వ తేదీన -బడి ఈడు పిల్లల ఇళ్లను సందర్శించాలని, 8 నుంచి 10వ తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, డ్రాప్ ఔట్స్ పిల్లలను గుర్తించి, బడిలో చేర్పించుట (సీడబ్ల్యూఎస్ఎన్) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి సమీప భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 11వ తేదీన సమీక్ష నిర్వహించి 6 నుంచి 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలపై గ్రామసభ, నమోదు కానీ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం 12న పాఠశాల పునః ప్రారంభమవుతుండడంతో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఏ ఏ పీ సి కమిటీలచే చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభిస్తూ పాఠ్య , నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేయాలన్నారు. తదుపరి కార్యక్రమాలపై ప్రణాళికద్ధంగా చేయాలనీ అన్నారు. 13న ఎఫ్ ఎల్ ఎన్ /ఎల్ఐపీ నిర్వహించాలని, 14వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ , 15వ తేదీన విలీన విద్యా దినోత్సవం , బాలిక విద్యా దినోత్సవం నిర్వహిస్తామన్నారు. 18 వ తేదీన తరగతి గదుల డిజిటలీకరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. 19వ తేదీన అన్ని తరగతుల విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహిస్తూ క్రీడా దినోత్సవం జరపాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ బాలి కల ఉన్నత పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఇందిర , డీ వై ఎస్ ఓ ఆనంద్ , గద్వాల్ మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ , ఎం ఈ ఓ సురేష్ , విద్యాశాఖ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడిబాట ర్యాలీ..

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో ఎంబీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ విద్యా వాలంటీర్ గా పనిచేస్తున్న కేపీ శృతి ఆధ్వర్యంలో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలని ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని వాడ వాడల తిరిగి సభలు నిర్వహించి , విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 77 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న తల్లిదండ్రులు వారి పిల్లలను సీడ్ పత్తి పనిచేయడానికి, వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేయడానికి పిల్లలను బలవంతంగా పంపించి బాల కార్మికులుగా మారుస్తుండడాన్ని ఎంబీఎస్ ఫౌండేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అబ్బాయి చదువు తున్నాడు.. అమ్మాయి చదివి ఏమి ఉద్ధరిస్తుంది.. ఏదో ఒకరోజు ఒక ఇంటికి కట్టబెట్టేదే కదా అనే మూఢనమ్మకాలను తల్లిదండ్రులు వదులుకోవాలని అన్నారు. 1841 సంవత్సరంలో సావిత్రీబాయి పూలే ఇంట్లోనే విద్యాభ్యాసం ప్రారంభించి 1848లో అమ్మాయిల కోసం పూణేలో మొదటగా పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. అబ్బాయితో పాటు అమ్మాయిలను కూడా చదివించాలని, కులాల వారీగా కాకుండా అన్ని కులాలు విద్యను అభ్యసించాలన్నారు. బాల్యవివాహాలు చేయడం, ఇంట్లో పనులు చేయించడం వాళ్ల కోరికలు నెరవేర్చకుండగా ఇబ్బంది కలిగించడం చాలా బాధాకరమైన విషయం ఇకనైనా తల్లి దండ్రులు అబ్బాయిలు, అమ్మాయిలను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజర్ వీరేష్ వార్డ్ మెంబర్లు, విద్యార్థి తల్లిదండ్రులు, బడిబయటి పిల్లలు, గ్రామ పెద్దమనుషులు , సంఘ సంస్కర్తలు , మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడిబాటను విజయవంతంగా నిర్వహించాలి..

- మండల విద్యాధికారి శివప్రసాద్

నవతెలంగాణ - ఉండవల్లి

కలెక్టర్ బీ సంతోష్ ఆదేశాల మేరకు.. గురువారం నుంచి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ బడిబాట నియమాల ప్రకారం..ఈ నెల 11 వరకు వివిధ రంగాలలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడం. పని లో ఉన్న పిల్లలని బడికి పంపించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. అలంపూర్ చౌరస్తా లోనే విశ్వశాంతి డిగ్రీ కళాశాలలో మానవపాడు, ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్‌లు, పిల్లల కమిటీలు బాధ్యత మెలిగి ప్రభుత్వ పాఠశాలలను విద్యలో ముందుండేటట్టు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు విద్య కమిటీ చైర్మన్‌లు మండల అధికారులు పాల్గొన్నారు.





గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి : అదనపు కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్/ పరీక్షల నోడల్ అధికారి అపూర్వ చౌహాన్ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కో-ఆర్డినేటర్‌లు, జాయింట్ కస్టోడియన్‌లతో జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాల పట్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలి మినరీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. టిజీపిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌక ర్యం కలగ కుండా మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్తు, టాయిలెట్స్, తాగునీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలను పూర్తి పోలీసు బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నట్లు తెలి పారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షలకు జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలి పారు. పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్‌గా పాలిటెక్నిక్ కళా శాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ విధులు నిర్వహి స్తున్నారని తెలుపుతూ, జిల్లాలో 52 33 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు ముగ్గురు రూట్ అధికారులను, నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్లను 14 మంది అబ్జర్వర్లను, 14 మంది వివిధ శాఖల అధికారులను, 51మంది ఇతర అధికారులను నియమించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో టీజీపీఎస్సీ రీజనల్ కో ఆర్డినేటర్ రామ్మోహన్, డీ.ఎస్.పీ. నరేందర్ రావు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలో..

స్టేట్ 11 ర్యాంకు సాధించిన ప్రణీత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్స్ ప్రవేశం కోసం గురువారం విడుదల చేసిన ఫలితాలలో గద్వాల జిల్లా కేంద్రంలోని ఒంటెల పేట వాసి భీమగౌని ప్రణీత గౌడ్ 8 వ తరగతిలో చేరుటకై 76 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 11 వ ర్యాంకు సాధించింది. ప్రణీతగౌడ్ ప్రాథమిక విద్యాభ్యాసం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి పాఠశాలలో చదివి ప్రస్తుతం హైదరాబాద్ లోని రామం తపూర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. తను ఈ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన తల్లిదం డ్రులైన ప్రవీణ్ గౌడ్,సామ్రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ - నారాయణపేట

గత రెండు సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1981 - 83 ఇంటర్మీడియట్ బ్యాచ్ చదువుకున్న విద్యార్థులు నిర్వహిస్తున్న చలివేంద్రంలో గురువారం పాత్రికేయుడు సంజీవ్ ప్రకాష్ ముదిరాజ్ తల్లిదండ్రులైన దివంగత పల్ల భీమప్ప భీమమ్మ జ్ఞాపకార్థం గురువారం మజ్జిగ వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘు వీర్ యాదవ్, సంజీవ్ ప్రకాష్ కూతుర్లు తదితరులు పాల్గొన్నారు.

కర్ణుడి చావుకి సవ్వాలక్ష కారణాలు

నవతెలంగాణ - ధరూర్

గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నందువల్ల బిఆర్ఎస్ పార్టీకి దూరమ ఎంపీ ఎన్నికల్లో బిజెపి వైపు మల్లడానికి ప్రధాన కారణమని గద్వాల నియోజకవర్గంలోని గ్రామస్థాయి లీడర్లతోపాటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్టు గద్వాల నియోజక వర్గంలో ఇదే హాట్ టాపిక్ గా ఎక్కడ చూసినా గుసగుసలు వినిపిస్తున్నాయి.. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు సైతం బీజేపీ పార్టీకి ఓట్లు వేశారన్నది నిగూఢ గుప్త రహస్యం... అది పోలింగ్ జరిగిన స్టేషన్‌లలో కౌంటింగ్ ఓట్లను ఒకసారి పరిశీలిస్తే ఇట్టే అర్థం అయిపోతుంది... ఇక ఇదే ఎంపీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో మాత్రం ప్రజలు వ్యతిరేక తీర్పుని ఇవ్వడం గమనించాల్సిన విషయం అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిపై దాదాపు 30వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పొందిన సంపత్ కుమార్ తన నియోజక వర్గంలో సుమారు 4500 ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ అందించడం గమనార్హం. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అభ్యర్థి గెలిచిండు అని సంబురాలు చేసుకుంటున్నా నియోజకవర్గ వర్గంలో మాత్రం సమన్వయ లోపం అంతర్గత పోరుతోనే తోనే బీజేపీ కి అంత మెజారిటీ వచ్చిందని ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేసినట్టు కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు చర్చించుకుంటున్నారు.